**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.19.10.2018.**

## నడుచుకుంటూ వెళ్ళుతున్న యాచకురాలిని ఆటోతో ఢీకొట్టిన కేసులో డ్రైవర్‌కు సంవత్సరం జైలు శిక్ష మరియు జరిమాన

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని నున్న పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.780/ 2013 సెక్షన్ 304 (ఎ) ఐ.పి.సి.** కేసులో నిందితురాడైన కృష్ణాజిల్లా, ఆగిరిపల్లి, అడివినెక్కలం గ్రామానికి చెందిన డెక్కా రాజశాఖర్(25)పై ది.19.10.2018న 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితునికి సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.2,000 జరిమానా విధిస్తు తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి నున్న పోలీస్‌స్టేషన్ పరిధిలో ది.06.09.2013వ తేది ఉదయం 7 గంటల సమయంలో నున్న నుండి ఆగిరిపల్ల వెళ్ళుతున్న టాటా మాజిక్ ఆటో రామచంద్రాపురం అడ్డరోడ్డు సాయి బ్రిక్స్ ఎదురుగా రోడ్డుకు ఎడమవైపు నడుస్తున్న యాచకురాలిని పై నిందితుడు అతివేగంగా అజాగ్రత్తగా నడిపి యాచకురాలిని గ్రుద్దడం వలన మృతి చెందడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై విజయవాడ నున్నకు చెందిన వింతా అనీల్ కుమార్ రెడ్డి గారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నున్న పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన డెక్కా రాజశాఖర్(25)ను ది.11.09.2013న అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితురాడైన డెక్కా రాజశాఖర్(25)పై కేసు నిరూపించ బడటంతో, 6వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి బి.పద్మ గారు, ఈ రోజు అనగా ది.19.10.2018న నిందితునికి ఒక సంవత్సరం జైలు శిక్ష మరియు రూ.2,000 జరిమాన విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. ఈ కేసును ప్రాసిక్యూషన్ తరుపున శ్రీ శ్రీకృష్ణ గారు, సి.యమ్.ఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి.శ్రీనివాస్ గారి పరివేక్షణలో ఎనిమిది మంది సాక్షులను విచారించడం జరిగింది.

---xx---